

నేడు కెవిఎస్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం కెవిఎస్ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం 9 గంటల నుంచి ప్రముఖ కంపెనీలైన ఫాక్స్‌కాన్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ, వైఎస్‌కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, జెఎస్ సొల్యూషన్స్ కంపెనీల్లో ఉద్యోగాల కోసం మెగా జాబ్ మేళా నిర్వహింస్తున్న కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పివివి.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థినులు ఇంటర్, డిగ్రీ పాసయ్యి, ఆసక్తి గల అభ్యర్థులు గోకవరం పద్మ ప్రియ థియేటర్ వద్దగల కళాశాలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. సెలక్ట్ అయిన వారికి ఆకర్షణీయమైన జీతం, వసతి, భోజన సదుపాయలు ఆయా కంపెనీల్లో కల్పిస్తారని తెలిపారు.

నేడు ఆశాల చలో విజయవాడ

- ధరలకు అనుగుణంగా సరిపోని జీతాలు
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ దక్కని వైనం
- బడ్జెట్‌లో ఊసెత్తని కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రసూతి సెలవులు ఇవ్వాలి. మహిళలు అన్నాక ప్రసూతి సెలవులు ప్రభుత్వం ఇవ్వాల్సిందే. ఎవరైనా ఆశ వర్కర్ చనిపోతే ఇప్పుడు మట్టి ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. 2024 ఫిబ్రవరి 9న చర్చలు జరిపి మినిట్స్ కాపీలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం జిఒ ఇవ్వలేదు. మళ్లీ వాటినే కొత్తగా ప్రకటన చేసి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం వేతనాలు పెంచారు. అప్పటికీ, ఇప్పటితో పోల్చుకుంటే విపరీతంగా ధరలు పెరిగాయి. విద్యుత్ ఛార్జీలు అమాంతం పెంచారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. గర్భవతులను, టిబి రోగులను ఆస్పత్రులకు తీసుకొస్తున్నాం. రవాణా ఛార్జీలు విపరీతంగా పెరిగాయి. లెప్రసీ కేసులకు సంబంధించి పారితోషికాలు నెలలు తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. అదనపు సర్వేల కోసం వెట్టి చాకిరీ చేస్తున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా బెనిఫిట్స్ రావడం లేదు. జాతీయ కార్యక్రమాలన్నింటికీ ఎంహెచ్ఎం నిధులు వస్తున్నప్పటికీ ఒక రూపాయి కూడా ఇవ్వని పరిస్థితి ఉంది. పైగా నిర్దాక్షిణ్యంగా 60 ఏళ్ల తర్వాత ఉద్యోగ విరమణ చేస్తున్నారు. ఒక్క రూపాయి కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదు. ఆశా వర్కర్లు ఉద్యోగులు కాదు అంటున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అంటూ ఆశా వర్కర్లంతా ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ తీరుతో నేడు ఆశాలంతా చలో విజయవాడకు పయనమవుతున్నారు.

కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 3,200 మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారు. మాతా శిశు మరణాలను తగ్గించేందుకు కృషి, ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సాహించడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వంటి పనులతో బాటు, పుట్టిన చిన్న పిల్లలకు ఇమ్యూనైజేషన్ వ్యాక్సిన్లు వేయించడం, 12 వారాల లోపు ఉన్న గర్భిణులను కనుగొని వారిని నమోదు చేయడం వంటి విధులూ వీరే చేయాలి. డెంగ్యూ, టిబి, లెప్రసీ, సర్వేలు కూడా చేస్తున్నారు. ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు అందేలా రోజంతా తీరుబడి లేకుండా పని చేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు కరవయ్యాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆదాయం లేక కుటుంబ పోషణ భారంగా మారింది. చేస్తున్న పనికి వస్తున్న జీతం సరిపోక అప్పులు చేసి బతుకీడుస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి.

కనీస వేతనం రూ.26 వేలు కరువు

ఆశాలకు కనీస వేతనం కరువైంది. దీంతో రోజురోజుకీ పెరుగుతున్న నిత్యావసరాల ధరలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అనేకేళ్లుగా కోరుతున్నారు. పప్పులు, బియ్యం, కూరగాయలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు విద్యుత్, రవాణా ఛార్జీలు, చెత్త పన్ను అంటూ ఇలా గత ప్రభుత్వం పేదలపై అనేక భారాలను మోపింది. అందులో ఆశా వర్కర్లు కూడా ఉన్నారు. మరో వైపు ఇటీవల నిత్యవసరాలు సరుకులు పైపైకి ఎగబాగుతున్నాయి. దీంతో ప్రస్తుతం ఇచ్చే అరకొర వేతనం నెలలో పది రోజులకు కూడా సరిపోని పరిస్థితి ఏర్పడింది. దీంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే దుస్థితికి చేరింది. అప్పులు పుట్టక అనేకమంది పస్తులతో గడుపుతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలా అనేకమంది ఆశాలు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు. కొన్నేళ్లుగా సమస్యలపై ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ తప్పనిసరి పరిస్థితుల్లో చలో విజయవాడ ద్వారా తమ సమస్యలు తెలపాలని ఆశాలు భావిస్తున్నారు.



ఫీల్డ్ సర్వే చేస్తున్న ఆశా వర్కర్లు (ఫైల్ ఫొటో)

ఒప్పంద మినిట్స్‌పై జిఒలు ఇవ్వాలి

ఒప్పంద మినిట్స్‌పై జిఒలు ఇవ్వాలి

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వకపోతే కుటుంబాలను ఎలా పోషించుకుంటారు. 2024 ఫిబ్రవరి 9న ఇచ్చిన ఒప్పంద మినిట్స్ కాపీలకు జిఒలు ఇచ్చి అమలు చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఆశాల సమస్యలపై స్పందించడం లేదు. అందుకే చలో విజయవాడ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్ల దలుచుకున్నాం.

- చంద్రమళ్ల పద్మ, ఆశా వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి.

వర్కర్లపై పని ఒత్తిడి పెరిగింది

వెట్టి చాకిరీ చేస్తున్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. విధి నిర్వహణకు నాణ్యమైన సెల్ ఫోన్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఆశ యాప్‌తో బాటు వేరే ఇతర ఆన్‌లైన్ వర్క్ వల్ల ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. లెప్రసీ, టిబికి సంబంధించిన అధికారులు సర్వేలు చేయిస్తున్నప్పటికీ వాటికి పారితోషకాలు ఇవ్వడం లేదు.

- మెల్లం వెంకటలక్ష్మి, తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి.

వరాల జల్లు అని మభ్యపెట్టడమే

ఆశాలకు వరాల జల్లు అంటూ వయోపరిమితి 62కు పెంపు, మెటర్నటీ లీవులు, గ్రాడ్యుటీ చెల్లిస్తామని ప్రకటన చేయడం హర్షణీయమే. కేవలం మభ్యపెట్టే మాటలు కాక ఆశాలకు రావాల్సిన బెనిఫిట్స్‌పై దృష్టి పెట్టాలి. వేతనాలు పెంచి ఆరేళ్ళు అయ్యింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం చాలా దారుణం. ఐదేళ్లలో ధరలు చూస్తే ఆకాశాన్నంటాయి.

- మలకా సుభాషిణి, అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి.

మహిళా దినోత్సవం నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ.సూర్య కుమారి జిల్లా అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఇతర అధికారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు, ప్రముఖులను భాగస్వామ్యం చేసుకుంటూ విజయవంతంగా వేడుకలను నిర్వహించుకోవాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో ప్రత్యక్ష ప్రసారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రోత్సహించుకుని వారోత్సవాలు నిర్వహించు కుంటున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య, పోలీసు, పరిశ్రమలు, మహిళ శిశుసంక్షేమ, డిఆర్‌డిఎ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో లక్ష్యాలను నిర్దేశించుకుని వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మార్చి 8న స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జిల్లా స్థాయి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లో స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖలతో కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి వ్యాస రచన వక్తృత్వ పోటీలు, డిఆర్‌డిఎ మెప్మా ఆధ్వర్యంలో ఈ కామర్స్ ఆర్థిక చేకూర్పు, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలతో వివిధ యూనిట్స్ గ్రౌండింగ్, స్టాల్స్ ప్రదర్శన, బ్యాంకు లింకేజీ, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా చిరు వ్యాపారులకు ఆర్థిక చేయూత వంటి కార్యక్రమాలు చేపడుతుననట్టు తెలిపారు. సెర్ప్, మెప్మా విభాగాలతో ఫ్లిప్‌కార్ట్, మహిళలచే రూపొందించిన ప్రొడక్ట్ మార్కెటింగ్, సేవా రంగం, రాపిడో తదితర ఏజెన్సీలతో, ఎంఎస్ఎంఇ యూనిట్స్ ఏర్పాటుకు సంబంధించిన అవగాహన ఒప్పందం చేసుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వీస్ ప్రొవైడర్లు, హోమ్ ట్రయాంగిల్ యాప్ ద్వారా సేవలు, మెప్మా ఆధ్వర్యంలో నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ ద్వారా యువత ఉద్యోగ శిక్షణ ద్వారా ఆచరణాత్మక నైపుణ్యాలకు సహాయపడే ఒక కార్యక్రమం చేపడతారని తెలిపారు. వీటికి సంబంధించి ఆయా శాఖల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో శనివారం ఉదయం నుంచీ వివిధ కార్యక్రమాలు, స్టాల్స్ ప్రదర్శనా నిర్వహించ నున్నట్లు కలక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి డిఆర్డిఏ పిడి ఎన్విఎస్ మూర్తి, డి ఎం హెచ్ ఓ కే వెంకటేశ్వరరావు , జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్ , మెప్మా డిపిఎమ్ శ్రీదేవి పాల్గొన్నారు.

11న పిడిఎస్ రైస్ బహిరంగ వేలం

ప్రజాశక్తి - గోపాలపురం

జిల్లాలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన పిడిఎస్ రైస్‌ను ఈ నెల 11వ తేదీన గోపాలపురం ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద బహిరంగ వేలం వేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 6ఎ కేసుల్లో పట్టుబడిన పిడిఎస్ రైసును గోపాలపురం యంఎల్ ఎస్ పాయింట్ నందు నిల్వ చేయడం జరిగింది. విచారణ అనంతరం సీజ్ చేయబడిన 47.274 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఒక కిలో బియ్యానికి 30 ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల11 వ తేదీ ఉదయం 11.00 గంటలకు జరిగే బహిరంగ వేలంలో ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జిఎస్‌టి లైసెన్స్ కలిగి ముందుగా రూ.2 లక్షలు ధరావత్తు సొమ్మును జాయింట్ కలక్టర్ పేరున డిడి రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని తెలిపారు. వేలంలో హెచ్చు పాటదారునికి సరుకును అప్పగించడం జరుగుతుందన్నారు. వేలం వాయిదా, నిలుపుదల, రద్దు చేసేందుకు అధికారం ఉంటుందన్నారు.

విద్యార్థినులకు పోటీలు

ప్రజాశక్తి-దేవరపల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం దేవరపల్లిలోని చైతన్య స్కూల్లో విద్యార్థినులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం, ఉమెన్ హెచ్‌సి విజయశ్రీ, కానిస్టేబుల్ ఆర్ వెంకటరమణ పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సర్వే

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్ ఫీడ్ బ్యాక్‌లో పాల్గొని స్వచ్ఛ రాజమహేంద్రవరం ప్రతిష్ఠను నిలబెట్టాలని, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆకాంక్షించారు. నగరపాలక సిబ్బంది స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో భాగంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్‌ను తీసుకునేందుకు నగరంలోని పలు డిగ్రీ కళాశాలలను ఆయన సందర్శించారు. కాలేజీలలో విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకులచే సిటిజన్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.


ఇంటర్ పరీక్షకు విద్యార్థుల గైర్హాజరు

ప్రజాశక్తి-చాగల్లు, తాళ్లపూడి

చాగల్లు శ్రీవెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు 96 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.పావని తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని డివైఇఒ తనిఖీ చేశారు.

తాళ్లపూడి బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలకు 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎగ్జామ్ చీఫ్ గౌరీనాథ్ తెలిపారు. వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 206 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 196 మంది రాశారని ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'



మహిళల సృజనాత్మకతకు నన్నయ వేదిక

ప్రజాశక్తి - రాజానగరం

మహిళల సృజనాత్మకతకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ వేదికగా నిలుస్తుందని విసి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ నిర్వహిస్తున్న నారీ ఫెస్ట్ వేడుకలు బుధవారం రెండవ రోజు జరిగాయి. యూనివర్సిటీ అనుబంధ కళాశాలల మహిళా సిబ్బందికి వివిధ పోటీలు నిర్వహించారు. సృజనాత్మక చేతిపనులు, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ, పూల అలంకరణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను విసి ప్రసన్నశ్రీ సందర్శించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అమితమైన నైపుణ్యాలు ఉన్నాయని, వాటిని వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. ప్రతీ విద్యార్థి ఏదో సాంస్కృతిక, కళలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో మహిళ ఆత్మ రక్షణ కొరకు మార్షల్ ఆర్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ప్రమాదాల నుంచి ఎలా తప్పించుకోవాలని అంశంపై ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. మధ్యాహ్నం సృజనాత్మక చేతిపనులు, పూల అలంకరణ పోటీలు నిర్వహించారు. చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ పోటీలకు విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.ఉమామహేశ్వరిదేవి, చీఫ్ పెట్రన్ డాక్టర్ ఎన్.సజనారాజ్, ట్రెజరర్ డాక్టర్ బి.విజయకుమారి, డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ కె.సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు నారీ ఫెస్ట్ వేడుకలు

నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిస్తామని విసి తెలిపారు. విశ్వవిద్యాలయం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు నారీ ఫెస్ట్ కార్యక్రమంలో యూనివర్సిటీ జ్ఞాపకాలను, సర్టిఫికెట్లను అందజేస్తారని అన్నారు.



విద్యార్థుల పోటీలను పరిశీలిస్తున్న విసి ప్రసన్నశ్రీ

చెత్త శుద్ధిపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-ఉండ్రాజవరం, గోకవరం

గ్రామాలలో చెత్తశుద్ధిపై గ్రామాధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని డిఎల్‌పిఒ వై.అమ్మాజీ సూచించారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, బుధవారం వేలివెన్ను లోకల్ ట్రైనింగ్ సెంటర్‌లో ఘన ద్రవ, వ్యర్థ పదార్థాల నిర్వహణపై నియోజకవర్గ స్థాయి గ్రామాధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆమె సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాలలో పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజు ఇళ్ల వద్ద నుండి సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి, వర్మి కంపోస్ట్ తయారీ షెడ్లకు చేరవేయాలన్నారు. దీని ద్వారా తయారైన సేంద్రియ ఎరువు అమ్మకంతో గ్రామాలకు సంపద చేకూరుతుందన్నారు. ప్రతిరోజూ ఇంటింటికి వెళ్లి సిబ్బంది చెత్త సేకరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని ఇళ్ల వద్దకు వెళ్లి చెత్తను సేకరించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య సిబ్బందికి కార్యదర్శులకు వివరించారు. కార్యక్రమం ముగింపు అనంతరం కార్యదర్శులకు వారిలోని పరిజ్ఞానాన్ని గుర్తించేందుకు చెత్త శుద్ధిపై 9 ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రాన్ని అందించి, వారిచే సమాధానాలు రాయించారు. కార్యదర్శులు ఉత్సాహంగా తమ పరీక్ష పేపర్లను రాసి అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వేలివెన్ను గ్రామ సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ, ఉప సర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాస్, ఎంపిడిఒ వివివిఎస్.రామారావు, ఇఒపిఆర్‌డి కె.ఆంజనేయ శర్మ, మండల శానిటేషన్ కో ఆర్డినేటర్ కత్తుల ప్రకాష్, డిపిఆర్‌సి మొహిద్దీన్ పాల్గొన్నారు.

గోకవరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద గోకవరం, కోరుకొండ మండలాలకు సంబంధించి 36 గ్రామ పంచాయతీల సిబ్బందికి ఘన, ద్రవ, వ్యర్థ పదార్థాలపై బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోకవరం ఎంపిడిఒ ఎం.గోవింద్ పాల్గొని మాట్లాడారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజు ఇళ్ల వద్ద నుండి సేకరించిన వర్మీ కంపోస్ట్‌ను తయారీ కేంద్రాలకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కె.ఉమామహేశ్వర ప్రతాప్, డిపిఆర్‌సి సతీష్ పాల్గొన్నారు.

రైటప్: శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపిడిఒ గోవిందు

హామీలపై పార్లమెంట్‌లో చట్టం చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కేంద్ర ప్రభుత్వం 2021లో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ఎస్‌కెఎం నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు పార్లమెంటులో చట్టం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో రైతు, కూలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రైతాంగ పంటలకు స్వామినాథన్ కమిషన్ రిపోర్టు ప్రకారం మద్దతు ధర ఇవ్వాలని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే విధానాల్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 2021లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని డిజిటల్ అగ్రిమిషన్ పేరుతో ప్రాథమిక సహకార సంఘాలు, పాడి రైతుల సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలను పెట్టుబడిదారులకు అప్పచెప్పేందుకు పూనుకుంటుందని ఆరోపించారు. దీనివలన దేశంలో 11 కోట్ల మంది రైతులు బలవుతారని అన్నారు. ఎఐఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్‌నాయుడు మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణమాఫీ చేయాలని అన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించు కోవాలని, ఉపాధి హామీ పథకాన్ని విస్తరించి 200 రోజులు పని దినాలు, రోజుకి రూ.600 కూలి అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టం, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు జనపల్లి సత్తిబాబు, జిల్లా నాయకులు పాలెపు రామారావుదొర, సాకిరి భాస్కరరావు, పత్తి సత్యనారాయణ, జగన్నాథం నాగన్న, శ్రీను, ఐఎఫ్‌టియు నాయకులు రాజు, కె.జోజి పాల్గొన్నారు.

డ్రెడ్జింగ్ నిలుపుదల చేయాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

గోదావరిలో డ్రెడ్జింగ్ పడవలు ఆపాలని, ఇసుక పడవల కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చోళ్ల రాజు, ప్రగశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.మస్తాన్ ఆధ్వర్యంలో బొమ్మూరు కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో గతంలో పడవలలో కార్మికులు ఇసుక తీసి గట్టుకు తరలించేవారని, ఈ మధ్యకాలంలో కొంతమంది దళారులు ఎటువంటి అనుమతులూ లేకుండా డ్రెడ్జింగ్ పడవలతో గోదావరిలో యంత్రాలతో ఇసుక తీస్తున్నారని, దీని వల్ల పదివేల మంది ఇసుక తీసే కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసారు. అంతేకాక యంత్రాలతో ఇసుక తీయడం వల్ల గోదావరిలో 340 అడుగు లోతు గోతులు ఏర్పడుతున్నాయని, భవిష్యత్తులో గోదావరిలో నిర్మించిన కట్టడాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన చెందారు. చట్ట వ్యతిరేకంగా యంత్రాలతో ఇసుక తరలిస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గోదావరిలో డ్రెడ్జింగ్ పడవలు నిషేధించాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు. నాగేశ్వరరావు, కృష్ణ, సత్తిబాబు, దుర్గా, వెంకటలక్ష్మి, వీర వేణి, నాగమణి, డేవిడ్ రాజు, కార్మికులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి మృతి చెందిన యువకుల ఒక్కొక్క కుటుంబానికి రూ.30 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని సర్పంచ్, సాయి స్ఫూర్తి ఆసుపత్రి ఎండి నామా గోపాలం అందజేశారు. బుధవారం మృతుల కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సాయిస్ఫూర్తి ఆసుపత్రి సిఇఒ గూడా విజయరాజు, నాయకులు తోట రామకృష్ణ, మండిగ గిరి, లింగంపల్లి సుధీర్, సత్యనారాయణ, నామా ప్రకాశం, సుంకర సత్యనారాయణ పాల్గొన్నారు.

అర్చకులు కృష్ణమాచార్యులు మృతి

ప్రజాశక్తి - కోరుకొండ

కోరుకొండ మెయిన్ రోడ్డులోని కోదండ రామాలయం ప్రధాన అర్చకులు ఇరగవరపు కష్ణమాచార్యులు (65) మృతి చెందారు. ఆయన సోమవారం అస్వస్థతకు లోనవ్వడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. ఆయన కోరుకొండ శ్రీలక్ష్మి నరసింహస్వామి సేవలో నిత్యం పాల్గొని, కోదండ రామాలయంలో నిత్యం పూజలు చేసేవారు. కోరుకొండ, పశ్చిమగోనగూడెం, గుమ్మళ్ళదొడ్డి గ్రామాల్లోని దేవాలయాల్లో ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించేవారు. కృష్ణమాచార్యులు అంతిమ యాత్రలో స్థానికులు ఎత్తున పాల్గొని ఆయనకు నివాళు లర్పించారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

సిహెచ్.వెంకన్నదొరకు ఘన సన్మానం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జాతీయ లైన్‌మ్యాన్ దివస్ సందర్భంగా ధవళేశ్వరం సెక్షన్ లైన్‌మ్యాన్ సిహెచ్.వెంకన్నదొరను జాతీయ లైన్‌మ్యాన్ దివస్ అవార్డుతో సత్కరించారు. ఈ అవార్డును జిల్లా సర్కిల్ ఎస్ఇ కె.తిలక్ కుమార్ ఆధ్వర్యంలో ఇఇ నక్కపల్లి. శామ్యూల్ ద్వారా సత్కారం చేశారు. వెంకన్నదొర మాట్లాడుతూ జాతీయ దినోత్సవం రోజు అవార్డు రావడం తనకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. లైన్‌మ్యాన్ వృత్తిలో తన ప్రతిభను గుర్తించినందుకు పైఅధికారులకు, తమ సెక్షన్ సిబ్బందికి, మద్దతుగా నిలిచిన యూనియన్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎఇ బెల్లపు శ్రీనివాస్ ధవళేశ్వరం విద్యుత్ ఆఫీస్‌లో అందరికీ సాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

అబ్బిరెడ్డి సత్యం మృతికి సంతాపం

ప్రజాశక్తి -పెరవలి

కొత్తపల్లి అగ్రహారం మాజీ ఎంపిటిసి సభ్యుడు అబ్బిశెట్టి సత్తిరాజు తండ్రి అబ్బిశెట్టి సత్యం (83) బుధవారం మృతి చెందారు. నిడదవోలు మాజీ ఎంఎల్ఎ, టిడిపి ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు సత్తిరాజు ఇంటికి చేరుకుని సత్యం భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, సర్పంచ్ బండారు బాబి, సలాది కృష్ణమూర్తి, బొడ్డు రామాంజనేయులు, సలాది శ్రీహరి, నల్లాకుల వెంకటేశ్వరరావు (కోట శ్రీను), హనుమంతు సుబ్రహ్మణ్యం, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

నరసన్న ఆదాయం రూ.3.97 లక్షలు

ప్రజాశక్తి - కోరుకొండ

కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి కొండపైన, కొండ దిగువన ఉన్న ఆలయాల్లో ఉన్న హుండీల్లో ఆదాయాన్ని అన్నవరం దేవస్థానం అధికారులు బుధవారం లెక్కించారు. ఈ సందర్భంగా రూ.3,97,290 ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.సుబ్బారావు తెలిపారు. కొబ్బరి ముక్కలకు నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా రూ.1.30 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. చెప్పుల స్టాండ్ కు నిర్వహించిన బహిరంగ వేలంలో రూ.48,500, తలనీలాల వేలం పాటలో రూ.6 వేలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

పోలీసుల ఆధ్వర్యాన విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-కడియం

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యాన బుధవారం విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం రఫీయుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కడియం ఎస్ఐ బి.నాగ దుర్గాప్రసాద్ మాట్లాడారు. మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, వాటిలో పోక్సో చట్టం ముఖ్యమైందని వివరించారు. స్టాఫ్ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చదువు అసమానతలను దూరం చేస్తుందని, ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని హితవు పలికారు. వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ భీమారావు, ఉపాధ్యాయినులు లీలావతి, పద్మజ పాల్గొన్నారు.

కనీస వేతనం అమలుకు డిమాండ్



ఉప్పలగుప్తంలో నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

హెచ్ఆర్ పాలసీ అమలుకై కమిటీ ఏర్పాటు, కనీస వేతన స్కేలు అమలు, ఇతర సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంఇఒ కార్యాలయం ఎదుట బుధవారం ప్లకార్డులతో నిరసన చేపట్టారు. వేతనాలు పెంపు, ఇపిఎఫ్ అమలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజీ, కారుణ్య నియామకాలు, నిర్దిష్టమైన జాబు చార్ట్, ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు, గ్రాట్యుటీ అమలు ఇతర ముఖ్య విషయాల పరిష్కారం కోసం పలుమార్లు వినతులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8 న జిల్లా కేంద్రం లో మహిళా ఉద్యోగుల సదస్సు, 11 న విజయవాడ కేంద్రంలో నిరసన దీక్ష చేయలని రాష్ట్ర కమిటి నిర్ణయించిందని తెలిపారు. నిరసన కార్యక్రమంలో ఎన్.గంగాధర్ రావు, జనిపల్లి అశోక్ కుమార్, కుంచే సత్తిబాబు, వెంకటేష్, కె. వెంకటేశ్వరరావు, పండు మురళి, ఎన్.వెంకట్రావు, అన్నపూర్ణ, జె.నాగలక్ష్మి, మంగాదేవి, ఎన్.బేబీ, నూకల ప్రసాద్, ఎం.లవ కుమార్, కడలి శ్రీనివాస్, దుర్గారావు విజయభాస్కర్, లలిత, ఆర్.మంగ దుర్గ, డి.మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



గంజాయి కేసులో అరెస్ట్ అయిన యువకులు

గంజాయి కేసులో 8 మంది అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జల్సాలకు అలవాటు పడిన పలువురు యువకులు గంజాయి వ్యాపారం ద్వారా విలాసాలను అనుభవిస్తూ ఆఖరికి పోలీసులకు పట్టుబడ్డారు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కోరంగి పంచాయతీ సీతారామపురం ఒక లేఔట్లో నిర్మాణంలో ఉన్న ఒక ఇంటి వద్ద గంజాయి స్వాధీనం చేసుకుని 8 మంది యువకులను అరెస్టు చేశారు. లక్ష్మీపతిపురం గ్రామానికి చెందిన కర్రి వీరవెంకటసురేంద్ర, పెద్ద బొడ్డు వెంకటయ్యపాలెంకు చెందిన కర్రి గంగాధర్, చెక్క రాజేష్, పాలెపు సతీష్, చిన్న బొడ్డు వెంకటయ్యపాలెంకు చెందిన సంగాడి దుర్గామల్లేశ్వరరావు, కర్రి ఆదివిష్ణు, కాకినాడ నగరంలోని గోలీలపేటకు చెందిన చింత వీరవెంకటసత్యనారాయణ, అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ పెంపల గూడకు చెందిన పాంగి గోవిందులను గంజాయి కేసులో అరెస్టు చేశారు. అరకు వ్యాలీకి చెందిన పాంగి గోవిందుతో పరిచయం పెంచుకుని అతని ద్వారా గంజాయి సరఫరా చేస్తూ అతని వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి మిగిలిన ఏడుగురు చిల్లరగా అమ్మకాలు సాగిస్తూ జలసాలు చేస్తున్నట్లు తెలిపారు. 8 మందిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు. కాకినాడ రూరల్ సిఐ చైతన్యకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ తెలిపారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని ఆటో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. దీనికి సంబంధించి ముమ్మిడివరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అయినాపురానికి చెందిన ఇళ్ళ సూర్య వెంకట నాగమల్లేశ్వరరావు మామిడికుదురు జూనియర్ కళాశాలలో రికార్డు అసిస్టెంట్గా పని చేస్తున్నాడు. గత గురువారం సాయంత్రం విధులు ముగించుకుని మోటార్ సైకిల్ పై ఇంటికి వస్తుండగా బొండాయి కోడు తూము వద్ద ఆటో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన నాగ మల్లేశ్వరరావు కాకినాడలో ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతు మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ఘటనా స్థలంలో ఢీకొన్న కారు, లారీ

కారు, లారీ ఢీ

ప్రజాశక్తి - కాట్రేనికోన

స్థానిక సుబ్బారాయుడు గుడి వద్ద ఆర్అండ్బి రోడ్డుపై బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాట్రేనికోన గేట్ సెంటర్ నుంచి పల్లంకూరు వైపు వెళుతున్న లారీ, కాట్రేనికోన నుంచి అమలాపురం వైపు వెళుతున్న మారుతి కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో కార్లో సుమారు ఏడుగురు మహిళలు ఉన్నట్లు సమాచారం. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. కారు వేగంగా వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ను క్రమబద్దీకరణ చేశారు. వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో టిడిపి నేతకు గాయాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రోడ్డు ప్రమాదంలో టిడిపి నాయకుడు తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి బుధవారం బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ముమ్మిడివరం నగర పంచాయతీ రాజుపాలెం కు చెందిన టిడిపి నాయకుడు చింత క్రింద రామకృష్ణ మంగళవారం రాజమహేంద్రరవరంలో దుస్తులు కొనుగోలు చేసేందుకు మోటార్ సైకిల్పై వెళు తుండగా కొత్తపేట సాయిబాబా గుడి సమీపంలో కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి బోల్తా కొట్టాడు .ఈ సంఘటనలో రామకష్ణ తీవ్రంగా గాయపడటంతో రాజమహేంద్రవరంలో లోని ఒక ప్రయవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామకృష్ణ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నట్లు బంధువులు తెలిపారు.



రెండో రోజు ఆందోళన చేస్తున్న మిల్క్ బాయిలర్స్

మిల్క్ బాయిలర్స్ సిబ్బంది ఆందోళన

ప్రజాశక్తి - యానాం

వేతనాలు పెంచాలని కోరుతూ మిల్క్ బాయిలర్స్ సిబ్బంది చేపట్టిన ఆందోళన బుధవారానికి 2వ రోజుకి చేరింది. స్థానిక జెండా స్తంభం వద్ద జరిగిన నిరసన శిబిరంలో వేతనాలను పెంపుదల చేయాలని నినాదాలు చేశారు. నిరసనకారులకు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.

కళాశాల్లో అవగాహనా సదస్సు



కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల సిబ్బంది

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ పఢావో బేటీ బచావో పేరిట బుధవారం అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థినిలు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా చదువులో రాణించాలన్నారు. మగ వారి వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వారికి ఏదైనా ఇబ్బంది కలిగిన సమయంలో తల్లిదండ్రులకు గాని పోలీస్ తదితర అధికారులకు వెంటనే సమాచారం ఇచ్చి రక్షణ పొందాలని కోరారు. ప్రతి విద్యార్థిని లక్ష్యం నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకునే వరకు నిరంతర శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారిని విజయశ్రీ, కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్ నరసింహారావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, ఎఒ సేవారత్న కరాటం ప్రవీణ్, యాలంగి వరప్రసాద్, అమలాపురం ఏరియా ఆసుపత్రి వైద్యురాలు సౌమ్య, శ్రీనివాస్, డాక్టర్ కె.హేమ విజిత, కె.శ్రావణి దిలీప్,స్నేహిత, వెంకటేష్, శ్రీనివాస్, సంసోన్, శ్రీలక్ష్మి, వాణి, భవాని తదితరులు పాల్గొన్నారు.



ఇఒ వీర్రాజు చౌదరికి రూ. లక్ష నగదు అందజేస్తున్న కాశీవిశ్వనాథం దంపతులు

నూకాంబిక ఆలయ అభివృద్ధికి దాతల సాయం అభినందనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

నూకాంబిక అమ్మవారి దేవస్థానంకి చెందిన ఆలయ అభివృద్ధికి పలువురు దాతలు చేస్తున్న సాయం అభినందనీయమని ఆలయ ఇఒ యు.వీర్రాజు చౌదరి అన్నారు. చింతలూరులో వేంచేసి ఉన్న నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త వంటిపల్లి కాశీవిశ్వనాథం, అన్నపూర్ణ దంపతులు రూ.లక్ష నగదు బుధవారం అమ్మవారి సన్నిధిలో ఆయనకి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి తూర్పు పడమర దిక్కులల్లో రెండు వైపులా ప్రత్యేకంగా దాతల సహకారంతో గోపురాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలువురు దాతలు తమ దాతృత్వాన్ని చాటుకున్నారని వారిని అభినందించారు. అలాగే దాతలు మరింతమంది ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ వంటిపల్లి సతీష్ కుమార్, మాజీ ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్లు వైట్ల శేషుబాబు, దొమ్మేటి రామకృష్ణ, చనుమోలు గణేష్, తదితరులు పాల్గొన్నారు.



కోరింగ ఎస్ఐ సత్యనారాయణకు వినతిపత్రం అందిస్తున్న వైసిపి నాయకులు

శిలాఫలకం ధ్వంసంపై వైసిపి నిరసన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ చిన బొడ్డు వెంకటాయపాలెంలో మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్కుమార్ హయంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేశారంటూ వైసిపి నిరసన వ్యక్తం చేసింది. బుధవారం వైసిపి మండల అధ్యక్షులు కాదా గోవింద్కుమార్ ఆధ్వర్యంలో ఘటనా స్థలం వద్ద నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గోవిందకుమార్ మాట్లాడుతూ నాటి ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్కుమార్ మంజూరు చేసిన సిఎస్ఆర్ నిధులు రూ.15లక్షలతో సిసి రోడ్డు నిర్మించారని, ఆ సందర్భంగా శిలాఫలకం వేయడం జరిగిందని తెలిపారు. అయితే కొందరు గుర్తుతెలియని దుండగులు ఆ శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని తెలిపారు తక్షణమే సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయాలని ఎస్ఐ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్సాగర్, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, నాయకులు పెట్ల సూర్యనారాయణరాజు, అంకాడి అంజిబాబు, కొపనాతి నాగరాజు, వెంటపల్లి నూకరాజు, మల్లాడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అనుబంధ కమిటీల ఏర్పాటుకు సన్నాహం

ప్రజాశక్తి - అయినవిల్లి



మాట్లాడుతున్న గన్నవరపు శ్రీనివాసరావు

వైసిపి మండల, గ్రామ అనుబంధ కమిటీల ఏర్పాటుకు సన్నాహానికి తొత్తరమూడి గ్రామంలో మండల పార్టీ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశం వైసిపి మండల అధ్యక్షులు కుడుపూడి విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు ముఖ్య అతిథిగా పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్, అయినవిల్లి మండల జడ్పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టూరి లక్ష్మణరావు , మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, మందపాటి కిరణ్ కుమార్, కూడుపూడి భరత్ భూషణ్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, విద్యార్థి విభాగ అధ్యక్షులు మిందగుదిటి శిరీష్, ఐటి విభాగ అధ్యక్షులు తోరం గౌతమ్, కనుమూరి సత్యనారాయణ రాజు, వాసంశెట్టి తాతాజీ, మేడిశెట్టి శ్రీనివాస్, చెట్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.



గట్టుపై చేపల వేటకు సిద్ధం చేసిన వలలు పడవలు

చేపల వేటకు సన్నాహాలు పూర్తి
తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం..!

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణ ప్రజలకు రక్షిత తాగునీరు అందించే ఎన్ఎఫ్సిఎల్ ఫిల్టర్ బెడ్ చెరువులో గురువారం నుంచి చేపల వేట నిర్వహించేందుకు ఫిసర్మెన్ సొసైటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే ఫిల్టర్ బెడ్ చెరువులో జలాలు అడుగంటాయి. ఈ పరిస్థితిలో చేపల వేట చేపడితే ఉన్న కొద్దిపాటి జలాలు కలుషితమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. గోదావరి కాలువలో జలాల ప్రవాహం ఉన్నప్పటికీ కేవలం చేపలు వేటను నిర్వహించుకునేందుకు వీలుగా చెరువులో జలాలు నింపకుండా చెరువును ఎండ కడుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మీటర్ ఎత్తు కూడా చెరువులో జలాలు కనిపించని పరిస్థితుల్లో అధికారులు చేపల వేటకు అనుమతించడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. చేపల వేట తథ్యం అయితే తాగునీటి సరఫరాకు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

డ్రెయినేజీలో పూడిక తీత



ప్రొక్లెయిన్ తో కాలువ శుభ్రం చేయిస్తున్న సంస్థ ప్రతినిధులు

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక కత్తులగూడెంలో ఉన్న డ్రెయినేజీలో బర్నింగ్ టూల్స్ మినిస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ కె.ఎలీషా ఆధ్వర్యంలో బుధవారం పూడిక తీత కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 3 వార్డుల నుంచి వచ్చే కాలువలో పూడిక తీయకపోవడంతో కత్తులగూడెం వద్ద నీటి నిల్వ ఉండిపోతుంది. దీంతో దోమలు, ఈగలు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే బర్నింగ్ టూల్స్ మినిస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ కె.ఎలీషా ముందుకొచ్చి కాలువలో పూడిక తీయించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎలీషా మాట్లాడుతూ మురుగునీరు బయటకి పోయే మార్గంలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కాలువను శుభ్రం చేయడంతో వీధుల్లో మురుగు సమస్య తాత్కాలికంగా పరిష్కారం అయ్యిందన్నారు. కౌన్సిలర్ లోవరాజు మాట్లాడుతూ ఈ సమస్యను పదే పదే అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన పరిష్కారం కాలేదని, బర్నింగ్ టూల్స్ సంస్థ ముందుకొచ్చి పూడికను తీయించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛ మండపేట ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - మండపేట

స్వచ్ఛ మండపేట గా తీర్చిదిద్దుతామంటూ ప్రజలు, మెప్మా ఆర్పిలతో బుధవారం మున్సిపల్ కమిషనర్ టివి.రంగారావు ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుతామని, ప్లాస్టిక్ రహిత మండపేటగా తీర్చిదిద్దుతామని, అలాగే తడి చెత్త, పొడి చెత్తలను వేరుగా శానిటరి సిబ్బందికి అందజేస్తామంటూ వారందరితో నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇఇ కె. శ్రీనివాస్, ఎఇఇలు బి.ఆంజనేయులు, డి.పవన్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.సత్తిరాజు, మెప్మా సిఎంఎం సుజాత, ఆర్పిలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

7న 'వికాస' ఆధ్వర్యంలో మహిళలకు జాబ్ మేళా

ప్రజాశక్తి - అమలాపురం

నిరుద్యోగ మహిళా యువత ప్రగతి కోసం ఈనెల 7న శుక్రవారం వికాస జిల్లా సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఫిమేల్ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రావిలాల మహేష్కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ నందు వికాస సంస్థ జిల్లా కార్యాలయము నందు జాబ్ మేళా నిర్వహించను న్నట్లు ఆయన తెలిపారు. తుక్కుగూడ హైదరాబాద్ నందు గల ఫాక్స్ కాన్ కంపెనీ యందు ఎస్ ఎస్సి, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు అర్హులని ఆయన స్పష్టం చేశారు. ఈ కంపెనీలో మొబైల్ అసెంబ్లింగ్ యూనిట్ నందు ఆపరేటర్గా పని చేయుటకు అభ్యర్థులకు ఇంటర్వూలు నిర్వహిస్తారన్నారు. జిల్లాలో గల అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతి ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వికాస సంస్థ జిల్లా మేనేజర్ గోళ్ల రమేష్ విజ్ఞప్తి చేశారు.

ఇంటర్ పరీక్షకు 57 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు 57 మంది గైర్హాజరయ్యారని పరీక్షల కస్టోడియన్ అధికారి డి.విజయ కుమార్ బుధవారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్త ఇంగ్లీష్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు మండలంలోని డా.మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల, తార జూనియర్ కళాశాల, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన మొత్తం 634 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 577 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. 57 మంది గైర్హాజ రయ్యారు. డాక్టర్ ఎంజిఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 90మందికి 83 మంది హాజరు కాగా 7 గురు, తార కళాశాలలో 169 మందికి 147 మంది హాజరు కాగా 22 మంది, గురుకుల పాఠశాలలో 206మందికి గాను 189 మంది హాజరు కాగా 17 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ పరీక్షకు 169మందికి 158 మంది హాజరు కాగా, 11 మంది గైర్హాజరైనట్లు కస్టోడియన్ తెలిపారు.

విద్యార్థినికి అస్వస్థత

ఇంటర్ పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థిని తీవ్ర అస్వస్థతకు లోను కావడంతో హుటాహుటిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. నగర పంచాయతీ పరిధిలోని తార కళాశాలలో గొల్లవిల్లికి చెందిన విద్యార్థిని బుధవారం పరీక్ష రాస్తూ కడుపు నొప్పి, వాంతులుతో తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో విద్యార్థినిని హుటాహుటిన ఎస్కార్ట్ పోలీసులు సాయంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ కిమ్స్ ట్రైనీ వైద్యులు ప్రియాంక, సత్యనారాయణ లు ప్రాథమిక చికిత్స అందించారు. కోలుకున్న అనంతరం విద్యార్థినిని ఎస్కార్ట్ పోలీసులు పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్లడంతో ఉన్న సమయంలోనే విద్యార్థిని పరీక్ష రాసింది.

అన్న క్యాంటీన్లో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బళ్ల గేటు సెంటర్ లోని అన్న క్యాంటీన్ను బుధవారం కమిషనర్ రవివర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన భోజనాలు చేస్తున్న వారితో నిర్వహణ ఎలా ఉందని అడిగి తెలుసు కున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా సుమారు 900 మందికి రుచికరమైన భోజనం అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో ఆహార పదార్దాలలో నాణ్యత ప్రమాణలు పాటించాలని సూచించారు. ఆయన వెంట నగర పంచాయతీ ఎఇ పివి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయికుమార్ పుట్టినరోజు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలం కాలేరు లో టిడిపి సీనియర్ నాయకులు మత్తాల మధుసూదన్ రావు ఆధ్వర్యంలో వంకా సాయి కుమార్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లూరి కాశీ విశ్వనాథం ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేసి సాయికుమార్కుయ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలివెల రమేష్, నాతి చంద్రశేఖర్, బక్కి వెంకన్న, జిల్లేళ్ళ సురేష్, కొత్తపల్లి శ్రీను, బెల్లం రాజు, మాకే కోమల్ తదితరులు,పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న జెసి రాహుల్ మీనా

ధాన్యాన్ని ప్రణాళికాబద్ధంగా సేకరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఈ ఏడాది రబీ సీజన్లో సాగు చేసిన వరి పంట ధాన్యాన్ని ప్రణాళికబద్ధంగా సేకరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ ధాన్యం సేకరణకు అనుసరించాల్సిన విధానాలపై రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకార, ట్రాన్స్ పోర్ట్, లీగల్ మెట్రాలజీ, భారత ఆహార సంస్థ అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్లో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. ఇందుకు రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, ట్రాన్స్పోర్ట్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రబీ సీజన్లో 5.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనాకు గాను, స్థానిక వినియోగం నిమిత్తం 0.44 లక్షల మెట్రిక్ టన్నులు పోను సుమారు 5.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్కు రానుందని తెలిపారు. ఇందులో మిల్లర్ల ద్వారా సుమారుగా 1.88 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగా మిగిలిన 3.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ ద్వారా సేకరించాల్సివుంటుందన్నారు. ఇందుకు అవసరమైన సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సీజన్లో గ్రేడ్-ఎ రకం ధాన్యం క్వింటాకు రూ.2,320 (75 కేజీలకు రూ.1,740), సాధారణ రకం క్వింటాకు రూ.2,300 (75 కేజీలకు రూ.1,725) లుగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు ధాన్యం సేకరణలో ప్రభుత్వ అధికారులతో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డిఒలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం.దేవాల నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్.సత్య నారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్కుమార్, మార్కెటింగ్ ఎడి కెఆర్ఆర్.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఫేస్బుక్ బృందం ఆధ్వర్యం లో బుధవారం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణులకు అన్న దానం కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఫేస్బుక్ అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ మాట్లాడుతూ తాడేపల్లి గూడెంకు చెందిన రవి శంకర్, కావ్య దంపతుల 10 వివాహ వార్షికోత్సవం సం దర్భంగా అందించిన సాయ ంతో అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు లక్ష్మణ్ దివాకర్, నవీన్ నాని, లక్ష్మి, రత్నం, జయశ్రీ, ఆనంద్, హైదర్ ఆలీ పాల్గొన్నారు.